రిజిస్టర్లను పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకుడు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్రా, అధికారులు

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

వ్యయ పరిశీలకుడు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్రా

ధారూరు, మే 10 : ఎన్నికలు, సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యయ పరిశీలకుడు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్రా అన్నారు. శుక్రవారం లోక్‌సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీసీ, ఎన్‌జీఆర్ఎస్, ఎలక్షన్ కంట్రోల్ రూమ్, సి-విజిల్, ఎంసీఎంసీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజీవ్ చావ్రా మాట్లాడుతూ.. ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులు, రిపోర్ట్‌లను పరిశీలించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానాస్పద ఖాతాలను చెక్ చేయాలన్నారు. ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌సీ అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలన్నారు. జిల్లాలో నియోజకవర్గాలవారీగా ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలను పూర్తి సమాచారంతో అందించాలని సూచించారు. సి-విజిల్ యాప్, టోల్ ఫ్రీ నం.1950 కాల్ సెంటర్, గ్రీవెన్స్ కమిటీ సెంటర్, మీడియా సెంటర్‌లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి రిజిస్టర్లను చెక్ చేశారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన స్క్రీన్లను పర్యవేక్షించారు. ఎంసీఎంసీ ద్వారా ఎన్నికల్లో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా రోజువారీ దిన పత్రికల్లో వచ్చే పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలని, సోషల్ మీడియాపై పటిష్ట నిఘా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ శ్రీనివాస్, అన్ని టీంల నోడల్ అధికారులు, ఎంసీఎంసీ నోడల్ అధికారి చెన్నమ్మ, ఎల్‌డీఎం రాంబాబు, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి సురేశ్, ఏఓ మహేందర్, ఎన్నికల విభాగం సభ్యులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, ఈడీఎం మహమూద్, అకౌంటింగ్ టీం సభ్యులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సహాయ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

పోలింగ్‌లో సమస్యలు తలెత్తకుండా చూడాలి

జిల్లా అదనపు కలెక్టర్, నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ

ధారూరు, మే 10 : పోలింగ్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వికారాబాద్ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, సెక్టోరల్ అధికారులతో పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది తొందరపాటుతో తప్పులు జరుగకుండా రీపోలింగ్‌కు అవకాశం రాకుండా నిర్వహించాలన్నారు. 4 సెక్టార్లకు ఒక అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లను నియమమించడం జరిగిందని, ఏమైనా సందేహాలుంటే వారిని సంప్రదించాలన్నారు. మే 12న మేరీనాట్ పాఠశాలలోని ఈవీఎంలపంపిణీ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రిని సేకరించుకునేందుకు త్వరగా రావాలని, పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వెళ్లినప్పుడు అక్కడ ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో 284 పోలింగ్ కేంద్రాలున్నాయని, 26 సెక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని పేర్కొన్నారు. మే 13న ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.. పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన పీఓ డైరీ, 17 ఏ రిజిస్టర్, 14 ఏ ఫారం, విజిట్ షీట్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఈఈ ఉమేశ్, జిల్లా మైనార్టీ అధికారిణి సుధారాణి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఉపాధి పనులను పకడ్బందీగా నిర్వహించాలి

డీఆర్‌డీవో అదనపు ప్రిసైడింగ్ అధికారిణి సుభాషిణి

ప్రజావేదికలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో అదనపు ప్రిసైడింగ్ అధికారిణి సుభాషిణి

యాచారం, మే 10 : ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌డీవో అదనపు ప్రిసైడింగ్ అధికారిణి సుభాషిణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ-ప్రజావేదిక కార్యక్రమాన్ని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో సామాజిక తనిఖీల్లో వెలుగు చూసిన పలు మేజర్ అంశాలను ప్రజావేదికలో చర్చించారు. చౌదర్‌పల్లి గ్రామంలో ఓ రైతు పొలంలో పనులు నిర్వహించకుండానే సుమారు రూ.30,000 పైచిలుకు డబ్బులను దుర్వినియోగం చేసినట్లు సోషల్ ఆడిట్ బృందం పేర్కొన్నారు. అదే గ్రామంలో రైతుతో పనులు చేయకుండానే సంతకాలు చేయించి డబ్బులు కాజేసినట్లు అధికారులకు వివరించారు. కొత్తపల్లిలో హరితహారం మొక్కలు ఎండిపోవడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది నిర్లక్ష్యంతోనే మొక్కలకు రక్షణ లేకుండా పోతున్నదని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమవుతున్నట్లు మండలించారు. మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేందుకు వారి జీతాల్లో నుంచి డబ్బులు కట్ చేయనున్నట్లు తెలిపారు. గున్‌గల్‌లో హరితహారం మొక్కలు నూరు శాతం బతికించడం అభినందనీయమని కితాబిచ్చారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది పకడ్బందీగా అమలు చేయాల్సిన 7 రిజిస్టర్లు పక్కాగా అమలు చేయాలని, జాబ్ కార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆమె సూచించారు. పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో కూలీలకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పించాలని కోరారు. ఉపాధి సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలన్నారు. సోషల్ ఆడిట్‌లో వెలుగులోకి వచ్చిన అవకతవకలపై ఆరా తీయనున్నట్లు తెలిపారు. అవసరమైతే డబ్బులను తిరిగి రికవరీ చేయిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారి పద్మావతి, అంబుడ్స్‌మెన్ అధికారిణి సునీత, విజిలెన్స్ అధికారి కొండయ్య, సోషల్ ఆడిట్ టీమ్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కూలీలు పాల్గొన్నారు.

మర్పల్లి మండలంలో శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎంఈవో కార్యాలయం వద్ద నీరు నిలిచి పెద్ద కుంటలా మారింది. గ్రామంలోకి వెళ్లే సీసీ రోడ్డుపై పెద్దఎత్తున వరద నీరు ప్రవహించింది.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్
- చేవెళ్ల, కడ్తాల్, తుర్కయాంజాల్, మంచాల మండలాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

తంగడిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, మే 10 : సాధ్యం కాని హామీలిచ్చి.. వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా ఎమ్మెల్యే కాలె యాదయ్య తంగడిపల్లి, అనుబంధ గామం మడికట్టు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో లేని తాగు, సాగు నీరు, కరెంట్ కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ మొదలయ్యాయన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ తెలంగాణకు అన్ని అంశాల్లో అన్యాయం చేసిందని, అధికంగా ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 96 బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన బీసీ బంధు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంట్‌కు పంపితే మన ప్రాంత సమస్యల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ, కురుమ సంఘం మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు, మాజీ ఉప సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ కార్యకర్తలున్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు

కడ్తాల్ : అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే అబద్ధాలను నమ్మి ప్రజలు ఆగం కావొద్దని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా.. శుక్రవారం మండల పరిధిలోని చరికొండ, ముద్విన్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జడ్పీటీసీలు దశరథ్‌నాయక్, ఉప్పల వెంకటేశ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో జైపాల్‌యాదవ్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలిపారు. బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి గ్రామాల్లో తిరుగుతున్నారని, వారు చెప్పే మాటలను నమ్మి గోస పడవద్దన్నారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడ్డారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేస్తలేరని, రైతుబంధు రూ.15వేలు, రూ.4 వేల పింఛన్ ఎందుకు ఇవ్వడంలేదని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఎక్కడికి పోయిందని, యువతులకు స్కూటీలు, మహిళలకు రూ.2,500 ఎందుకు ఇస్తలేరని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలకు చిరునామాగా కాంగ్రెస్ పార్టీ మారిపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతాంగం ఆగమైందని తెలిపారు. విద్యావంతుడు, ఈ ప్రాంత ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, నాయకులున్నారు.

కడ్తాల్ : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి

తుర్కయాంజాల్ : అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే గట్టి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడలో భువనగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొహెడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద, మధ్య తరగతి కుటుంబాలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎంపీగా చేస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రైతు బంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్, కౌన్సిలర్ జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం తప్పదు

మంచాల : కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని.. నిరంతరం ప్రజల పక్షాన ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి ఆరుట్ల గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏనాడూ ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంతో పదేండ్లలో అర్హులందరికి అనేక సంక్షేమ పథకాలు అందజేసి వారికి అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.


మంచాల :ఆరుట్ల రోడ్‌షోలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ నైజాన్ని గుర్తించాలి.. 'కాసాని'ని గెలిపించుకోవాలి

ఆధిపత్య రాజకీయాలకు చరమగీతం పాడుదామంటున్న బీసీ నేతలు

ఎంతోకాలంగా బీసీలను దగా చేస్తున్న కాంగ్రెస్ నైజాన్ని ఇకనైనా గుర్తించాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి. కాంగ్రెస్ నేతల కుటిల, కుట్ర రాజకీయ తంత్రాలను బీసీలంతా తెలుసుకోవాలని బీసీ నేతలు సూచిస్తున్నారు. ఆధిపత్య రాజకీయాలకు చేవెళ్ల ఎన్నికల్లోనే చరమగీతం పాడాలని వారు పిలుపునిస్తున్నారు. బీసీలు తలెత్తుకుని బతకాలంటే రాజ్యాధికారం దక్కాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. పాలనలో బీసీలు తమ వాటా తాము పొందేందుకు బీఆర్ఎస్ పార్టీ బాటలు వేస్తున్నదని నేతలు కొనియాడుతున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ మాత్రమే బీసీల గొంతుకగా నిలువగలరని, ఆయన్ని గెలిపించుకునేందుకు బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి గెలిపించుకోవాలని కోరుతున్నారు. అన్ని రంగాల్లో బీసీల వాటా బీసీలకు దక్కినప్పుడే బీసీల అస్తిత్వం పెరుగుతుందని నేతలు వివరిస్తున్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలకతీతంగా గెలిపించుకునేందుకు బీసీలంతా సిద్ధంగా ఉండాలని నేతలు పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, మే 10 (నమస్తే తెలంగాణ)

బీసీ నేతను గెలిపించుకుందాం

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేతను గెలిపించుకుంటేనే బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు. గతంలో గెలిచిన ఇద్దరు నాయకులు బీసీలను పట్టించుకోలేదు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత 40 ఏండ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే బీసీల గొంతుకను పార్లమెంట్‌లో వినిపిస్తారు. 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది.

– అశోక్‌గౌడ్, పెద్దవేడు(షాబాద్)

బీసీల సత్తా చూపాలి

ఎంపీ ఎన్నికల్లో బీసీలంతా తమ సత్తా ఏంటో ఓటు ద్వారా చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక నాయకుడు సోషల్ మీడియాలో దమ్ముంటే మీ బీసీ నాయకుడిని గెలిపించుకోవాలని విసిరిన సవాల్‌ను బీసీలంతా గమనించి ముదిరాజ్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం పనిచేయాలి. గ్రామాల్లో ఉన్న కుల సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి గెలిపించేలా కృషి చేయాలి.

– మల్లేశ్ ముదిరాజ్, చందనవెల్లి(షాబాద్)

బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం

కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం. బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో ఎవరు పని చేస్తున్నా వారికి ఈ ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెబుతాం. బీఆర్ఎస్ బలపరచిన బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు వెన్నంటి ఉంటాం. ఎన్నో ఎండ్ల నుంచి బీసీలను మభ్యపెట్టి కాలం వెళ్లదీస్తున్న అగ్రకులాల పప్పులు ఇక ఉడకవు.

– గొల్ల రాములు, బెన్నూరు, యాలాల మండలం

ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చింది

ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చింది. బీసీ వర్గాలు ఏకమై మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు తమ ఓటని తేల్చి చెబుతున్నాయి. కాసానిని గెలిపించుకుని బీసీల శక్తిని చాటుతాం. బీసీలను అవమానపర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల దురహంకార మాటలకు త్వరలోనే సమాధానం చెప్తాం. మన బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిద్దాం.

– కందనెల్లి రాములు, ఎన్కేపల్లి, యాలాల మండలం

బీసీలు ఒక్కటి కావాలి

బీసీల ఓట్లు బీసీలకే వేయించాలి. బీసీలు ఒక్కటై మన సత్తా చూపించాలి. అహంకారపరులకు తగిన గుణపాఠం చెప్పాలి. చేవెళ్ల పార్లమెంట్‌లో అత్యధిక ఓట్లు బీసీలవే ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు మంచి అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతాయి.

– కరుణాచారి, విశ్వకర్మ సంఘం నాయకుడు

కాసానిని గెలిపించుకుందాం

చేవెళ్ల పార్లమెంట్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. బీసీలు చీలికలు పేలికలుగా విడిపోతే ఎప్పటికీ గెలువలేము. బీసీలందరినీ ఒక్క తాటిమీదకు తీసుకొచ్చి కాసాని నాయకత్వాన్ని బలపర్చుదాం. ప్రతి గడపకు పోయి బీసీల ఓట్లు కాసానికి వేసేలా ప్రచారం చేద్దాం. బీసీని గెలిపించుకోకపోతే మన ఆత్మగౌరవాన్ని మనమే దిగజార్చుకున్నవాళ్లమవుతాం.

– దిండు భూపేశ్‌గౌడ్ (గౌడ సంఘం నాయకుడు)

బీసీల ఐక్యతను చాటిచెప్పాలి

బీసీలను విస్మరించే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి బీసీల ఐక్యతను చాటిచెప్పాలి. ఇంతకు మించిన మంచి సమయం ఉండదు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలుపు కోసం మనం దరం కృషిచేయాలి. ఈ ఎన్నికలతోనే బీసీ కులాల చైతన్యాన్ని ప్రదర్శించాలి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపుదాం. *– రాజు, ప్రశాంతినగర్ కాలనీ*

కాసాని గెలుపు ఖాయం

బీసీ నాయకుడిగా ఎంతో కాలంగా సేవలందిస్తున్న కాసాని గెలుపు ఖాయం. నిస్వార్థంగా సుదీర్ఘకాలంగా ఆయన ముదిరాజ్‌లు, బీసీల సమస్యలపై పోరాడుతున్నారు. అలాంటి వ్యక్తిని గెలిపించి పార్లమెంట్‌కు పంపాలి. అప్పుడే బీసీల అభివృద్ధికి గొంతుకగా ఆయన మరింత సేవలందించే అవకాశం ఉంటుంది. బీసీలు సామాజిక చైతన్యం దిశగా అడుగులు వేయాలి.

– రాఘవేంద్రాచారి, కొండాపూర్

బీసీల సమస్యలను పరిష్కరించే సమర్థుడు

బీసీలంతా ఐకమత్యంతో ఉన్నప్పుడే తమ బలం బహిర్గతం అవుతుంది. బీసీలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీల సమస్యలు తెలుసుకోవడంతో ముందుండి పరిష్కరించే సమర్థుడు. ఇలాంటి నాయకుడిని లోక్‌సభకు పంపితే బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారు.

– గుమ్మడి కుమార్, మైలార్‌దేవ్‌పల్లి

బీసీల పక్షపాతి కేసీఆర్

మాజీ సీం కేసీఆర్ బీసీల పక్షపాతి. బీసీల అభివృద్ధి కోసం పాటుపడుతూ వారిని ప్రోత్సహించేందుకు చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉన్నది. ఇలాంటి మంచి అవకాశం మరలా రాదు, అవకాశం వచ్చినప్పుడే మన బలం, బలగం చూపించుకోవాలి.

– రాముయాదవ్, మైలార్‌దేవ్‌పల్లి

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలి

బీసీ అభ్యర్థి కాసానిని గెలిపించి చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలి. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడంలేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం అభినందనీయం. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపితే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఒక్కసారి ఆలోచించాలి.

– రాజేందర్, గురుదోట్ల, ధారూరు మండలం

బీసీలు ఏకతాటిపైకి రావాలి

బీసీలంతా పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రంలో హక్కుల కోసం పోరాడేది ఒక్క బీఆర్ఎస్